Assembles O f The Living Elohim, India Presents..................

SATYAMUNAKAI PORATAM REGD. NO. 67970/97 REGD. MONTHLY NEWSPAPER

# సత్యమునకై పోరాటం


Editor & Publisher : Bro. Isaac E. Kusuma,
MALIKIPURAM - 533 253
E.G.Dt. (A.P.) India
E-mail : aotleindia@rediffmail.com
Phone : 08862-227613
Cell : 98493-85038

Postal Regd. No. H/APM/01
Posted on 30th of Every Month
Annual Subscription Rs.25/-

To
Bro./Sis,

VOLUME : 6 Septmber 2003 Pages : 2 Issue : 69

## జీతగాళ్ళు గొఱ్ఱెల కాపరులు కారు




***సూపర్ వైజర్ :*** *జీతగాళ్ళూ రండి... మీ నెల జీతాలు తీసుకొచ్చాను... తీసుకోండి.*

1. వారి యాజకులు కూలికి బోధింతురు, ప్రవక్తలు ద్రవ్యము కొరకు సోదె చెప్పుదురు. మీకా 3:11.
2. నేను సంవత్సరమునకు నీకు పది వెండి రూకలును ఒక దుస్తుబట్టలను ఆహారమును ఇచ్చెదనని చెప్పగా ఆ లేవీయుడు ఒప్పుకొని.... న్యాయాధి 17:10. మీకా నాకు జీతమిచ్చుచున్నాడు; నేను అతనికి యాజకుడునైయున్నాను. న్యాయాధి 18:4.
3. అప్పుడు వారు ఆ ద్రవ్యము తీసుకొని తమకు బోధింపబడిన ప్రకారము చేసిరి. మత్తయి 28:15.
4. పొట్టకూటికై ఐగుప్తీయులకును అష్షూరీయులకును (సంస్థలకు) లోబడియున్నాము. వి॥ వాక్య 5:6.
5. జీతగాడు గొఱ్ఱెల కాపరికాడు యోహాను 10:12.
6. లేవీయులుకాని సాధారణమైన వారిలో కొందరిని యాజకులుగా నియమించెను. 1 రాజులు 12:31.
7. వానికి ద్రవ్యమిత్తుమని వాగ్దానము చేసిరి గనుక వాడు ఆయనను అప్పగించుటకు తగిన సమయము కనిపెట్టుచుండెను. మార్కు 14:11.

కూలికి / జీతానికి బోధించే వాడెవడూ పాస్టర్‌కాదు. సంస్థల్లో దూరి జీతానికి పనిచేసేవాడెవడూ అసలు సత్యాన్ని బోధించడు, నమ్మడు, నమ్మనివ్వడు. ఎలుమ (అ॥కార్య. 13:8) వలె మంచిమార్గము నుండి తొలగిస్తూఉంటాడు. అత్యవసరమైతే మత్సరముతో నిండుకొని అడ్డము (అ॥కార్య. 13:45) చెపుతూ ఉంటాడు. వాడి సంఘం దగ్గరకు ఇతరులనెవ్వరినీ రానివ్వకుండా చూచుకుంటూ ఉంటాడు. (3 యోహాను 9,10+ మత్తయి 21:34-45) ఇంకో చోటికి విశ్వాసులనెవ్వరినీ వెళ్ళనివ్వకుండా మరియూ సత్యబోధవినకుండా చూచుకుంటాడు (లూకా 13:14-15) నిజమైన బోధ చేసేవారిని వీడు గ్రహించి జాగ్రత్తగా వాళ్ళను వాడి ప్రదేశం నుండి వెళ్ళగొట్టేస్తూ ఉంటాడు (మత్తయి 23:34-36) సత్యము చెప్పే వాళ్ళపై చాలా కుయుక్తి యుక్తి ఉపయోగించి వాళ్ళపై నిందలువేసి ఏ చెడు ప్రచారం చేస్తాడు (అ॥కార్య 6:11-15) ప్రజలు సత్యమును తెల్సుకోకుండా ఉండేందుకై ప్రజలకు అన్ని సదుపాయములూ కలిగిస్తూ వారిని జాగ్రత్తగా కాపలా కాచుకుంటూ ఉంటాడు (1 రాజులు 12:26-30) చాలా మెత్తగా, స్వీటుగా యుక్తిగా మాట్లాడుతూ ప్రజల్నిదారి తప్పిస్తూ ఉంటాడు. అది జీతగాడి నిజస్వరూపం. సత్య సంబంధుల ముఖం యెదుట వీడు వాక్యం తీసి మాట్లాడలేడు గాని వెనుక చాలా చక్కటి ముగ్గులు పెడతాడు. అగ్నిగుండానికి సిద్ధపడే ప్రజలకు ఇదే ఇష్టం. (యిర్మీయా 5:30,31) గనుక జ్ఞానం కలిగిన విశ్వాసీ! నీవు యోచనలేకుండా ఉండకు. ద్విబాషివై (ఆది 42:23) సత్యమును గ్రహించు.

## పర్ణ-శాలలల పండుగ

### (యషువ మెస్సీయ జన్మదినము)

పర్ణశాలల పండుగ బైబిలు క్యాలెండరు ప్రకారము 7వ నెలయైన ఏతనీము / టిష్రీ 15వ తేదీ నుండి 22వ తేదీ వరకూ జరుగును. లేవీ 23:39-44.

ఇది మనకు ప్రతీ సంవత్సరము సెప్టెంబర్ లేక అక్టోబర్ నెలలలో వచ్చును. పస్కా పండుగ మెస్సీయ మరణదినమైతే పర్ణశాలల పండుగ ఆయన జన్మదినము. ప్రపంచంలోని బోధకులందరూ మెస్సీయ 33$^1/_2$ సం॥లు ఈ లోకంలో జీవించాడనీ, రమారమి 30 సం॥ల వయస్సులో ఆయన బాప్తీస్మం పొందాడనీ (లూకా 3:33) 3 $^1/_2$ సం॥లు మాత్రమే ఆయన సేవ చేసాడనీ చెపుతారు. గనుక ఆయన జన్మమునకు మరణమునకు మద్యగల కాలము 6 నెలలైయుండాలి. అట్టి లెక్క బైబిలు క్యాలెండరుద్వారా సరిపోతుంది. ***1 నెల నీసాను 14వ తేదీ ఆయన మరణదినము. 7వ నెల ఏతనీము 15వ తేదీ ఆయన జన్మదినము. గనుక $^1/_2$ సంవత్సరము లేక 6 నెలలు గ్యాప్ సరిపోతుంది. అదే అబద్ధ బోధకుల లెక్క ప్రకారం అయితే డిశెంబర్ 25 ఆయన పుట్టిన దినమైతే, జనవరి 25, ఫిబ్రవరి 25, మార్చి 25, ఏప్రిల్ 25, మే 25, జూన్ 25, జూలై 25 గుడ్‌ఫ్రైడే రావాలి. అప్పుడు 6 నెలలు సరిపోతాయి.*** మీ జీవితకాలంలో ఎప్పుడైనా గుడ్‌ఫ్రైడే జూలై 25న వచ్చిందా? గనుక అబద్ధికులు అటులనే దొంగల్లా ఋజువు అవ్వుతూ ఉంటారు. డిశెంబర్ 25 తారీఖు చూపిస్తున్నారు గుడ్‌ఫ్రైడేకి మాత్రం వారమును ఖరారు చేస్తున్నారు. గాని ఖచ్చితమైన తారీఖును చూపించలేరు. ఇది పచ్చి మోసం అని తెలిసినా స్థిరంగా దానిలోనే ఉంటుంటారు. స్థిరమైన వాక్యం వీరికి అవసరలెద్దుగాని అస్థిరమైన ఆచారంలో స్థిరంగా పాతుకుపోయారు.

బైబిల్లో అసలు ఏమేమి పండుగలు ఉన్నాయి. అవి ఎప్పుడెప్పుడు వస్తాయి వాటిని మనం ఎందుకు చెయ్యాలి అనే విషయాలు తెల్సుకోవాలంటే లేవీ 23వ అధ్యాయం చదవండి. అటులనే దొంగ బోధకులు చేసే పండుగలు బైబిల్లో ఎక్కడ వ్రాయబడినవో వాళ్ళనే అడిగి తెల్సుకోండి. తారీఖులతో సహా వాళ్ళనే బైబిల్లో చూపించమని అడగండి.

1. జనవరి 1 క్రొత్త సంవత్సరమును బైబిల్లో చూపించమనండి. 2. గుడ్‌ఫ్రైడే కి వాక్యములు చూపించమనండి. 3. ఈస్టర్ సన్ డే కి వాక్యము చూపించమనండి. 4. క్రిస్మస్‌కి వాక్యం చూపించమనండి అది డిశెంబర్ 25న లేక డిశెంబర్ నెలంతా ఎలా వస్తుందో చూపించమనండి. 5. లెంటు దినాలకి వాక్యాలు చూపించమనండి. 6. అపోస్తలులు+మెస్సీయ ఏమేమి పండుగలు ఆచరించారో చూపించమనండి. 7. ఏ ఏ పండుగ ఎందునిమిత్తం చేయాలో అడగండి. 8. పండుగలు లేవు అనే దొంగ బోధకులను ఎక్కడలేవో రిఫరెన్సులు చూపించమని అడగండి.

నేను **B.Th.,** నేను **B.D.,** నేను **M.Th.,** నేను **M.D.,** నేను **D.D.,** అని డప్పాలు కొట్టుకుంటున్న పట్టా పాస్టర్లను నిలదీసి అడగండి.

విశ్రాంతిదినం ఏది అని ఒక పెద్ద పాస్టరును అడిగితే ఆదివారం అన్నాడు. దానికి వాడు చూపించిన రిఫరెన్సు లేవీ 23:39 **మొదటి దినము విశ్రాంతిదినము, ఎనిమిదవ దినము విశ్రాంతిదినము.** చూడండి ఈ వాక్యం చూడడాన్కి ఎంత నమ్మశక్యంగా ఉందో? మొదటిదినం ఆదివారం ఎనిమిదవ దినం కూడా ఆదివారమే గనుక ఆదివారం విశ్రాంతిదినం అన్నాడు.

సరే! చాలా సంతోషం ఒకసారి మత్తయి 28:1 తియ్యమన్నాను. **విశ్రాంతిదినము గడచిపోయిన తరువాత ఆదివారమున,** ఇప్పుడు విశ్రాంతి దినం ఏది అని అడిగితే నోరుమూసుకున్నాడు. లేవీ 23:29లో చెప్పిన మొదటిదినం విశ్రాంతిదినం, ఎనిమిదవ దినం విశ్రాంతిదినం అనేది పర్ణశాలల పండగ మొదటిదినమైన **15**వ తేదీ మరియు అఖరి దినమైన **22**వ తేదీ (**15,** 16. 17, 18, 19, 20, 21, **22**) చాలా మంది డిగ్రీ బోధకులకు డిగ్రీలేని బోధకులకు ఎన్ని విశ్రాంతిదినాలు ఉన్నాయో కూడా తెలియదు. ఎక్కడైనా విశ్రాంతిదినం అని కనబడితే అది సబ్బాతు / శనివారం అనే అనుకుంటున్నారు. కొంతమంది మరీ దౌర్భాగ్యులు ఉన్నారు. వాళ్ళకి విశ్రాంతికి -

విశ్రాంతిదినానికీ తేడా తెలియడంలేదు.

1. వారపు విశ్రాంతిదినం (సబ్బాతు/శనివారం) 2. నెలపొడుపు విశ్రాంతిదినం 3. పస్కా విశ్రాంతిదినం 4. పులియని రొట్టెల పండగలో 2 విశ్రాంతిదినములు (**15**, 16. 17, 18, 19, 20, **21**) **15**వ తారీఖు మరియూ **21**వ తారీకు రెండు విశ్రాంతిదినములు. 5. పెంతెకోస్తు / వారముల పండుగ విశ్రాంతిదినం 6. జ్ఞాపకార్థ శృంగధ్వని విశ్రాంతిదినం 7. పాప ప్రాయశ్చితార్ధ విశ్రాంతిదినం 8. పర్ణశాలల పండుగలో 2 విశ్రాంతిదినములు (**15**, 16. 17, 18, 19, 20, 21, **22**) **15**,వ తారీఖు మరియు **22**వ తారీకు రెండు విశ్రాంతిదినములు.

వీటన్నింటినీ గూర్చి లేవీ 23వ అధ్యాయంలో చదవండి. లేఖనాలను పరిశీలించండి. సమస్తమును పరీక్షించి మేలైన దానిని చేపట్టండి. పరిపూర్ణమైన దానిని గ్రహించి అపరిపూర్ణమైన దానిని వదిలేయండి. సత్యమును తెలుసుకొని ఆచారమును వదలండి. స్వతంత్రులై సంస్థ బోధలను సంస్థలను వదిలి బయటకు రండి.

ఇప్పుడు ప్రతీవాడూ ముఖ్యంగా బోధకుడనేవాడు పైకి ఎదిగిపోవాలని చూచేవాడే గాని క్రిందికి దిగి రావడాన్కి ఎవడూ యిష్టపడడంలేదు. కాని బైబిలులోని భక్తులంతా ఉన్నతస్థితి నుండి క్రిందిస్థితికి దిగివచ్చారు.

1. యషువ మెస్సీయ తన అత్యున్నత స్థితివదిలి క్రిందికి వచ్చాడు.
2. మోషే రాజభోగములను వదిలి యావె ప్రజలతో నిందలు అనుభవించడాన్కి వచ్చాడు.
3. అపొస్తలులంతా సర్వమూ వదిలి వట్టిచేతులతో వచ్చారు.
4. పౌలు తన స్థితిగతులు మార్చుకుని నానా బాధలు పడడాన్కి మెస్సీయ సువార్తను తీసుకొనివచ్చాడు.
5. విశ్వాస వీరులందరూ హెబ్రీ 11వ అధ్యాయంలో ఉన్నారు. చదవండి.

వీరందరూ పదవులకోసం, ఉన్నత స్థాయికోసం, లేదా సంస్థలలో సూపర్‌వైజర్ పదవులకోసం ప్రాకులాడలేదు. కేవలం డబ్బుకోసం లేక బ్రతకలేని స్థితికోసం లేక లగ్జరీ అనుభవించడంకోసం అబద్ధికులతో రాజీపడలేదు. నాశనమయ్యే వస్తువులను ఆశించి, క్షయమైన ఆహారంకోసంవారు పాటుపడలేదు.

పొట్టకూటికి ఐగుప్తీయులకును అష్షూరీయులకును లోబడియున్నాము. వి॥వా 5:6 అని ఇశ్రాయేలీయులు బ్రతికినట్టు సంస్థలలో అమ్ముడుపోలేదు. కళ్ళ ఎదుట బాహాటంగా పాపం కనిపిస్తున్నా ఖండించలేని బ్రతుకు వారు బ్రతకలేదు. ఈ లోకంలో అందరిచేతా మంచివారనిపించుకోవడంకోసం నటించలేదు. పాపాన్ని ఎదిరించడంలో రక్తం కారునంతగా వారు పోరాడారు హెబ్రీ 12:4.

టిప్‌టాప్‌గా డ్రస్ వేసుకోవడం, వేశ్యలా తియ్యగా మాట్లాడటం, యాక్టర్‌లా నటించడం, దొంగలా జారుకోవడం కాదు. అధికారంతో ఆయన వాక్యాన్ని బోధించడం, స్వతంత్రులై జీవించడం (సంస్థల్లో ఉండే మీకు స్వతంత్రత ఎక్కడ?) నేర్చుకోండి.

సంస్థలన్నీ సాతాను అధికారం క్రింద ఉన్నాయి. రండి నేను వాక్యం ద్వారా ఋజువు చేస్తాను. సంస్థ నడిపేవాడే సాతాను సంబంధి. వాడిక్రిందున్న సూపర్‌వైజర్, మేనేజర్ సాతాను సంబంధులుకారా? సంస్థానాధిపతిని కాదని స్వంతంగా లేక వాక్యప్రకారంగా మీరేమి చేయగలరు? మీకు స్వాతంత్ర్యత ఎక్కడుంది? వాడికి వ్యతిరేకంగా మీరు చేసిచూడండి మీ పోస్ట్ ఊస్ట్ అయ్యిపోతాది మీ బ్రతుకు లాస్ట్ అయ్యిపోతాది. సంస్థానాధిపతి, సాతానుగాడు, స్వాతంత్ర్యత యివ్వడు.

1. సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును. యోహాను 8:32.
2. సర్వాధికారి యొక్క ఆత్మ యెక్కడ ఉండునో అక్కడ స్వాతంత్ర్యము ఉండును 2. కొరింథీ 3:17.

బానిస బ్రతుకు బ్రతుకుతూ నాకేమీ లోటులేదనుకుంటున్నావేమో! ఇక్కడ నీకు లోటు ఎలా లేదో అటులనే అక్కడ (పరలోకంలో) నీకు చోటులేదని గ్రహించు. సంస్థలో డబ్బుకోసం, హోదాకోసం స్థిరపడడంకాదు వాక్యంలో స్థిరపడడం నేర్చుకో. స్థిరమైన ఆయన పునాది మీద (సంస్థ తప్పుడు పునాదిమీద కాదు) నిలబడడం నేర్చుకో. అమెరికా లేక జర్మనీ చూసి ఆనందపడిపోకు. ఎన్నో దేశాలు తిరుగుతున్న దేశదిమ్మరిగాడు (యోబు 1:7) నాకు తెలుసు. సర్వలోకమును మోసపుచ్చుచున్న సాతాను (ప్రకటన 12:9) గాడి సిద్ధాంతాలు ముందు తెలుసుకో. వాడి బంధకాలనుండి ముందు బయటపడు. ధనవంతుల పక్షానకాదు చేరవలసింది, యావె వాక్కుపక్షముగా ఉండాలి. దేశాలు ఏమి చూస్తావులే అసలు దేశంకోసం (పరలోకం) ఆలోచించు.

ఈ మధ్యకాలంలో కొంతమంది. బోధకులు వాళ్ళు చేసేది తప్పు అని గ్రహించి నెమ్మది నెమ్మదిగా పర్ణశాలల పండుగ అనీ గుడారాల పండుగ అనీ ప్రజలకు తెలియపరుస్తున్నారు కాని వారు కాలములను గుర్తెరుగక వాటిని ఆచరిస్తున్నారు. ఇది కూడా ఒకరకమైన మోసమే. బైబిల్లో యరోబాము అనే ఒకరాజు ప్రజలను మోసం చెయ్యడాన్కి రెండు దేవాలయములు కట్టించి, వాటిలో అన్ని సదుపాయాలు అమిర్చి ప్రజలను సత్యమును తెల్సుకోకుండా బంధించాడు. సత్యసంబంధులు సంతోషించేలా వీళ్ళు సంతోషించాలి అన్నట్లు పర్ణశాలల పండుగ 7వ నెల 15వ తేదీన వచ్చే ఈ పండుగను 8వ నెల 15వ తేదీకి మార్చి పేరు మార్చి ఆచరింపచేసాడు. 1 రాజులు 12:32, ఇలాంటి డూప్లికేట్‌గాళ్ళే ఈ సంస్థ అధిపతులు. వార్డెన్‌లే పాస్టర్లు, పాస్టర్లే వార్డెన్‌లు. ఎవడైనా చేసేయొచ్చు పాస్టర్ పని. అది వీళ్ళ సిద్ధాంతం. ఏదో వేదాంత కళాశాలలో డిగ్రీ చేసాను/చేస్తున్నాను అంటూ చాలా మంది నాకు తగులుతూ ఉంటారు. అందులో ఒకడు ఒకసారి నాతో మాట్లాడుతూ "బ్రదర్ ఐజక్! క్రొత్త నిబంధన క్రైస్తవులది పాతనిబంధన యూదులది. మీరు పాతనిబంధన మాట్లాడుతున్నారు అది కేవలం యూదులది" అన్నాడు.

నీవు ఆడిన మాట నాకు బైబిల్లో చూపించు అన్నాను. వెంటనే యిర్మీయా 31:31+ హెబ్రీ 8:8 చదవమన్నాడు. చదివాను. అక్కడ అలా లేదే? అన్నాను. ఇశ్రాయేలు వారితోను యూదావారితోను క్రొత్తనిబంధన చేసాడు. నీవు ఇశ్రాయేలీయుడవా లేక యూదుడవా? అని అడిగితే నోరు ఎత్తడు. అయ్యగారు **D.D.** అంటే **Doctor of Divinity** నా వెర్షన్‌లో **D.D.** అంటే **Dumb Dog** అంటే మూగకుక్క (యెషయా 56:10,11) అంటే వీళ్ళకి తినడాన్కి నోరుందిగాని మొరగడాన్కి/ సత్యాన్ని చెప్పడాన్కి నోరులేదు. అలా పెద్ద పెద్ద వాళ్ళుగా ప్రజల దగ్గర నటిస్తూ (వాక్యం ఏమీ తెలియకపోయినా) బ్రతికేస్తున్నారు.

మెస్సియ యూదుడు,. అపొస్తలులు యూదులు, యావోక్తులు యూదులవి, క్రొత్తనిబంధన యూదులది, బైబిలంతా యూదులది, రక్షణ యూదులలో నుండి వచ్చినది. ఈ సోదెగాళ్ళకు ఇవి తెలియవు **B.D., D.D., M.D.,** లు మాత్రం సంపాదించారు. ఇండియాలో 300 బైబిలు కాలేజీలు ఉన్నాయి ఇవన్నీ పెద్ద వ్యాపార సంస్థలు. సత్యాన్ని చెప్పవుగాని సోదె మాత్రం బాగానే నేర్పుతున్నాయి. అన్యజనులు యూదుల చెంగు పట్టుకొని వెళ్ళాలని ఉంది జెకర్యా 8:23 విశ్రాంతిదినం అంటే అది యూదులది అంటారు. పండుగలు అంటే అవి యూదులవి అంటారు రక్షకుడు ఎవరు? యూదుడుకాడా? బైబిలు ఎవరిది? యూదులదికాదా? "క్రైస్తవుడు" అనే పదం ఎలా వచ్చిందో చెప్పమన్నాను ఆ థియాలాజిస్ట్‌ని. మాట్లాడడు. మరి అతడు చేసిన థియాలజీ ఏమిటో? లేక డబ్బుపెట్టి కొని తెచ్చుకున్నాడేమో **D.D.** డిగ్రీ. బైబిలు క్యాలెండరు తెలుసా? అది యిప్పుడు అమలులో ఉందా లేదా? అని అడిగితే సమాధానం రాలేదు. ఒరిజనల్ బైబిలు తెలుసా? అంటే సమాధానంలేదు.

గనుక ప్రియ పాఠకులారా! పెద్ద పెద్ద బోధకులను నిలదీసి అడగండి. వారి నిజ స్వరూపం మీకే తెలుస్తాది. సరుకు లేదుగాని షోకు మాత్రం ఎక్కువగానే ఉంది బోధకుల దగ్గర. అంగీలు తొడుక్కోవడం, రెవరెండ్ అని పిలిపించుకోవడం అంతా వట్టి నటన.

ఇంకో థియాలజిస్ట్ అంటాడు " మీ ఆధారాలు మీకున్నాయి, మా ఆధారాలు మాకు ఉన్నాయి. ఎవరికీ ఆధారాలు లేకుండా ఎవరూ ఏమి వ్రాయలేరు. బోధించలేరు. మిమ్మల్ని మేము తప్పు అనలేము మమ్మల్ని మీరు తప్పు అనలేరు" ఇలా మాట్లాడే రకాలు మహా దొంగలు. వీళ్ళకి నిజం తెలిసినా కప్పిపుచ్చుతారు. విశ్వాసులను తియ్యటి మాటలతో దారి తప్పిస్తారు. రాజకీయం, యుక్తి, కుయుక్తి ఆత్మ వీళ్ళలో ఉంటాది. వాదానికి రాలేరు వస్తే ఓడిపోతారు అని వాళ్ళకి తెలుసు, అందుకే అలా స్లిప్ అయిపోతారు. రెండు సత్యాలు ఎప్పుడూ ఉండవు.

ఆఖరిగా, పర్ణశాలల పండుగ అక్టోబర్11 నుండి 18వరకూ ఎక్కడివారు అక్కడే ఈ పండుగను జరిపించుకోండి. దూరస్తులెవరూ మలికిపురం రావద్దు. మీరు అక్కడే పండుగను జరిపించండి.

అనేకమైన ప్రదేశాలలో పండుగ జరిగినపుడు అనేకమంది తెల్సుకుంటారు.



ఖమ్మంజిల్లా యావె సువార్తికులతో బ్రదర్. ఐజక్

పండుగలకు అందరూ ఒకే చోటికి రావాలనే నియమము ఏమీలేదు. అలా అనుకుంటే ప్రపంచంలో ఉన్న వారంతా యెరూషలేం వెళ్ళాలి. ఇండియాలో యెరుషలేం లేదు. అపొస్తలుడైన పౌలు మరియు కొద్దిమంది పులియని రొట్టెల పండుగను త్రోయలో ఆచరించారు అ॥కార్య. 20:5,6. బైబిల్లో ఉన్న అనేక సమాజాలు వారి వారి స్థానాల్లోనే పండుగలు ఆచరించారు. గనుక అందరూ ఒకే చోటికి రావాలి అనెడిది అబద్దపు బోధ. అట్టి అబద్ధికులకు / అబద్ధ బోధలకు దూరంగా ఉండండి. వాటిని వాక్యఖడ్గంతో ఖండించండి. అందర్కీ షలోం.

Printed, Published and Owned by Isaac E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram - 533 253, E.G.Dt. and Published at Malikipuram Editor Isaac E. Kusuma © . All Rights reserved